క్లుప్తంగా

తాటిచెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి


మృతి చెందిన గుత్తుర్తి యేసు

పాయకరావుపేట : పాతపేటకు చెందిన గుత్తుర్తి యేసు (43) తాటిచెట్టు పై నుంచి పడిపోయి మృతి చెందినట్లు ఎస్ఐ బి.జోగా రావు తెలిపారు. మృతుడు గుత్తుర్తి యేసు వృత్తిరీత్యా కల్లు గీత కార్మికుడు. శనివారం ఉదయం పట్టణ సమీపాన గల శ్మశాన వాటిక వద్ద కల్లు గీతకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా అతను ఉపయోగించి మోకు ఊడిపోవడంతో యేసు కిందపడి చనిపోయినట్లు తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సౌజన్య

రాంబిల్లి : హరిపురం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టాటా సంస్థ, ఏషియన్ పెయింట్ కోఆర్డినేటర్ సౌజన్య పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. పోషకాహార వంటకాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు పార్వతి, సుబ్బలక్ష్మి, పోషణ సఖిలు దివ్య, ధనలక్ష్మి, దేవి, పద్మ, మహిళా పోలీస్ భాగ్యప్రియాంక పాల్గొన్నారు.

ఉపమాక ఆలయానికి భక్తుల తాకిడి


మెట్లమార్గంలో కొండపైకి వెళ్తున్న భక్తులు

నక్కపల్లి : ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది. కల్యాణం తిలకించేందుకు రాలేని వారు శనివారం ఆలయానికివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మెట్లమార్గం గుండా వెళ్లి స్వామివారి మూల విరాట్‌కు కానుకలు మొక్కుబడులు సమర్పించుకున్నారు. క్షేత్ర పాలకుడు వేణగోపాల స్వామి, స్వామివారి ఉత్సవమూర్తులు, ఆండాళ్లమ్మవారి సన్నిధి భక్తుల రాకతో రద్దీగా మారాయి. క్యూలైన్లు వెళ్లి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. 20 రోజుల పాటు తిరునాళ్లు జరగుతాయి. అర్చకులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.

పేకాడుతున్న ఐదుగురిపై కేసు నమోదు

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధి కట్టుపాలెం గ్రామంలో శనివారం పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి చేసి పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్టు యలమంచిలి రూరల్ ఎస్ఐ పైల సింహాచలం తెలిపారు. జూదరుల వద్ద నుంచి రూ.2300 నగదు స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు.

పాటిపల్లి మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు


మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి

మునగపాక : మండలంలోని పాటిపల్లి మోడల్ స్కూల్లో ఇంటర్‌లో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి మే 22 వరకుప దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులకు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.150 వంతున రుసుం చెల్లించాలన్నారు. మార్కుల మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. అలాగే పాటిపల్లి మోడల్ స్కూల్లో 6వ తరగతిలో ప్రవేశించేందుకు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7331100207, 7997958344

ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా జరిపిస్తాం

- పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు
- యలమంచిలి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనోరమ

సాక్షి ఇంటర్వ్యూ



అచ్యుతాపురం : యలమంచిలి నియోజక వర్గంలో సార్వత్రిక ఎన్నికలను నిష్పాక్షపాతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మనోరమ తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం సాక్షితో మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్ల గురించి వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన క్షణం నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు చేసుకొనే ప్రచారానికి ముందస్తు అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

2,05,221 మంది ఓటర్లు

యలమంచిలి నియోజక వర్గంలో 2,05,221 ఓటర్లు ఉన్నారని మనోరమ తెలిపారు. 99,808 పురుష ఓటర్లు ఉండగా, 1,05,404 మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. 9 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. నియోజక వర్గంలో 246 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటు హక్కుని వినియోగించుకోవచ్చని వివరించారు. 68 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఈ మేరకు అక్కడ ప్రత్యేక బందోబస్తు కల్పిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించేందుకు గానూ 13,303 మందిని నియమించామని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో యలమంచిలి తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీతో సహా యలమంచిలి నియోజక వర్గంలో ఎన్నికల నిర్వహణకు గానూ ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల అవుతుందని, 25 వరకూ నామినేషన్లు స్వీకరిస్తామని వెల్లడించారు. 26 పరిశీలన, 29న విత్ డ్రా ప్రక్రియలు ఉంటాయని తెలిపారు.

246 మంది బీఎల్ఓలు

నియోజక వర్గంలో 246 బీఎల్ఓలు ఉండగా, 246 ఈవీఎంలతో పాటు అదనంగా కొన్ని ఈవీఓంలను ఎన్నికల కమిషన్ సమకూరుస్తుందని, మొరాయించే ఈవీఎంల స్థానంలో అదనపు ఈవీఎంలు వినియోగిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్క్వాడ్‌లు, అకౌంటింట్, వీడియో విభాగాలను నియమిస్తున్నామని తెలిపారు. అవసరమైన అదనపు సిబ్బందిని నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత నియమిస్తామని తెలిపారు. ఎన్నికల నియామవళి ఉలంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే రాజకీయ పోస్టర్లు తొలగించాలని ఆదేశించామన్నారు. ప్రచారం చేసుకునే అభ్యర్థులు, నిర్వహించే సభలు, ప్రచార ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. దీనికి గానూ సింగిల్ విండో పద్ధతిలో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా రాజకీయ పార్టీలు జాగ్రత్తలు తీసుకోవాలని సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకూ 2 ఫిర్యాదులు వచ్చాయని ఆమె పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం కలక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. 1950 కాల్ సెంటర్‌తో పాటు వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చని వివరించారు. ఓటర్లు ఎక్కడా ఒత్తిళ్లకు గురి కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు పాటుపడాలి


మోసయ్యపేటలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మునగపాక : ప్రతి ఒక్కరూ భగత్‌సింగ్ ఆశయ సాధనకు పాటుపడాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు కోరారు. మునగపాక హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ వర్థంతిలో భాగంగా ఆయన విగ్రహానికి ఆయన శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, ఎస్.బ్రహ్మాజీ, టెక్కలి జగ్గారావు, సామాజిక కార్యకర్త ఆడారి శేఖర్ పాల్గొన్నారు.


మునగపాకలో భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులు

అచ్యుతాపురం : భగత్‌సింగ్ వంటి పోరాట యోధులను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వర రావు అన్నారు.అచ్యుతాపురం మండలంలోని మోసయ్యపేట పంచాయితీలో భగత్‌సింగ్ 93వ వర్థంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్రి అప్పారావు, ఆర్.రాము, కె.సోమునాయుడు, అప్పారావు, చందక నర్సింహమూర్తి, సింహాద్రి, చుక్కల నర్సింగరావు పాల్గొన్నారు.

పోలిపల్లెమ్మ జాతరకు ఏర్పాట్లు


ముస్తాబైన పోలిపల్లెమ్మ అమ్మవారి ఆలయం

తుమ్మపాల : మండలంలోని రేబాక గ్రామ ఇలవేల్పు శ్రీ పోలిపల్లెమ్మ తల్లి జాతర ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రతి ఏటా మార్చిలో పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించే అమ్మవారి పండగ ఈ ఏడాది మార్చి 26న నిర్వహించేందుకును ఆలయ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉత్సవంలో భాగంగా 24,25 తేదీల్లో ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఆదివారం అన్నసమారాధన, సోమవారం పలు సాంస్కృతి కార్యక్రమాలు జరపనున్నారు.

క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి


మునగపాకలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


సైతారుపేటలో అవగాహన ర్యాలీ


పాయకరావుపేట పీహెచ్‌సీ వద్ద ర్యాలీ

మునగపాక : ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శనివారం మునగపాక పీహెచ్‌సీ వైద్యాధికారి దుర్గా ప్రవల్లిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో దేవకాంత, పీహెచ్‌ఎన్ అనురాధ, ఆరోగ్య పర్యవేక్షకులు వీఎస్ఎం లక్ష్మి, ఎం.ఉమామహేష్, టీబీ సిబ్బంది వెంకటరమణ, పద్మజ, పీహెచ్‌సీ సిబ్బంది తులసి, శిరీష, దేవకి, జగన్నాథరావు, విశ్వనాథం పాల్గొన్నారు.

నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

ఎస్.రాయవరం : గ్రామాల్లో టీబీ వ్యాధితో బాధపడుతున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాని సర్వసిద్ధి పీహెచ్‌సీ వైద్యాధికారి వాసంతి అన్నారు. సైతారుపేట గ్రామంలో ప్రపంచ టీబీ డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్షయవ్యాధి ముఖ్య లక్షణాలుగా ఉంటాయని నోటి తుంపర్లు, దగ్గడం మూలంగా ఎదుట వ్యక్తికి సోకే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని నిర్ధారణ కొరకు కఫం పరీక్ష, ఛాతి ఎక్స్‌రే, చికిత్స అరునెలల పాటు, మాత్రలు కోర్సులు వాడడం తప్పనిసరి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి టి.నాగేశ్వరరావు, పర్యవేక్షకులు ప్రసాద్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

పాయకరావుపేట : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నేడు (ఆదివారం) సందర్భంగా ముందస్తుగానే పాయకరావుపేట, మంగవరం పీహెచ్‌సీల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. క్షయ వ్యాధి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాధి సోకిన తర్వాత తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలు, మందులు తీసుకోవడంపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాయకరావుపేటలో పీహెచ్‌సీ వైద్యులు డి.సుభాష్, డాక్టర్ సౌందర్య, ఎంపీహెచ్‌వో పి.వి.రమణ, సైపర్‌వైజర్ నాగేశ్వర రావు, మంగవరం పీహెచ్‌సీలో వైద్యులు జి.స్వరాజ్యం, డాక్టర్ సంకీర్తన పి.హెచ్.ఎన్ అప్పలనర్స, హెచ్.ఎస్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమతుల ఆహారంతో వ్యాధి నిరోధకత


డిగ్రీ కాలేజిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

యలమంచిలి : ప్రపంచ మానవాళి ఆరోగ్యానికి విఘాతం కలిగించే క్షయ వ్యాధి పట్ల విద్యార్థులందరూ అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిన్సిపాల్ పి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కళాశాలలో ప్రపంచ క్షయ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్షయవ్యాధి ప్రమాదకరమైనదని, ఈ వ్యాధి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రముఖ డాక్టర్ ఎస్.అనురాధ ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా క్షయవ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణల గురించి విద్యార్థులకు వివరంగా వివరించారు. విదార్థులందరూ ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడంద్వారా వ్యాధి నిరోధకతను పెంచుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో కళాశాల జంతుశాస్త్ర అధ్యాపకులు ఆడారి అర్జున అప్పారావు, కె. సుజాత, డాక్టర్ కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు వీరే

అచ్యుతాపురం : అచ్యుతాపురం మండల వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల కమిటీ సభ్యుల వివరాలను కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి శనివారం విడుదల అయ్యాయి. మహిళా విభాగం అధ్యక్షురాలిగా రాజాన చిట్టమ్మ, రైతు విభాగం అధ్యక్షునిగా పందల వెంకట రావు, బీసీ సెల్ అధ్యక్షునిగా కాళ్ల రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నట్టల శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ అధ్యక్షురాలిగా మచరాల మహాలక్ష్మి, మైనారిటీ సెల్ అధ్యక్షురాలిగా షేక్ సుభన్, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా ధర్మిరెడ్డి సతీష్, చేనేత విభాగం అధ్యక్షునిగా మాడెం సూరి అప్పారావు, పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షునిగా పిన్నంరాజు సన్యాసిరాజు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షునిగా గొర్లె నూకరాజు, వైఎస్సార్ సేవా దళ్ అధ్యక్షునిగా బుద్ధ వెంకట నాగేశ్వరరావు, ప్రచార విభాగం అధ్యక్షునిగా రవ్వ సత్యనారాయణ, వాణిజ్యం విభాగం అధ్యక్షునిగా కూండ్రపు దొరబాబు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా మట్టా అప్పలనాయుడు నియమితులయ్యారు.

మునగపాక మండలం : మునగపాక మండల వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల వివరాలను కేంద్ర పార్టీ కార్యాలయం విడుదల చేసింది. మహిళా విభాగం అధ్యక్షురాలిగా శీరా రమణమ్మ, రైతు విభాగం అధ్యక్షునిగా మళ్ల వెంకట సూరి అప్పారావు, బీసీ సెల్ అధ్యక్షునిగా కాండ్రేగుల జగన్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మండా రాము, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా ఆడారి మోహన్‌రావు, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షునిగా పెంటకోట రామ నాగ అప్పారావు, వైఎస్సార్‌టీయూసి విభాగం అధ్యక్షునిగా కాండ్రేగుల జగన్‌మోహన్‌రావు, వైఎస్సార్ సేవా దళ్ అధ్యక్షునిగా యల్లపు మురళీకృష్ణ, ప్రచార విభాగం అధ్యక్షునిగా కాండ్రేగుల తులసీరాం, వాణిజ్య విభాగం అధ్యక్షునిగా చాకురి రామరాజు నియమితులయ్యారు.

రాంబిల్లి మండలం : రాంబిల్లి : రాంబిల్లి మండలం వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. మహిళ విభాగం అధ్యక్షురాలిగా వానపల్లి వెంకట అరుణలత, రైతు విభాగం అధ్యక్షునిగా తేటకల సత్యన్నారాయణ, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా రుత్తల గణేశ్వరరావు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా నేతల నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా దాసరి రాములు, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా మడగల కనకారావు, వీవర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా తేలు ఈశ్వరరావు, పంచాయతీరాజ్ వింగ్ ప్రెసిడెంట్‌గా యలమంచిలి కనకారావు, వైఎస్ఆర్ టీయూసీ వింగ్ ప్రెసిడెంట్‌గా బొందలపు శ్రీనివాసరావు, వైఎస్ఆర్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా కోవెలపల్లి హరి, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్‌గా రేబాక రాము, వాణిజ్య విభాగం అధ్యక్షునిగా రుత్తల గుణాకర్‌రావు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్‌గా ధోని నర్సింహులును నియమించారు.

యలమంచిలి మండలం

యలమంచిలి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు యలమంచిలి మండల వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం శనివారం రాత్రి వైఎస్సార్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యలమంచిలి మండలం నుంచి మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా గొంతుమూర్తి నాగలక్ష్మి, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా వీసం బంగారుబాబు, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా యల్లపు ఉమామహేశ్వరరావు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా మట్టా రాజవేణి, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా మహ్మద్ గౌస్, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా ఇత్తంశెట్టి సురేష్ , చేనేత విభాగం ప్రెసిడెంట్‌గా గందులి సన్యాసిరావు, పంచాయితీరాజ్ వింగ్ ప్రెసిడెంట్ గొన్నాబత్తుల శివ, వైఎస్సార్‌టీయూ వింగ్ ప్రెసిడెంట్ గొన్నాబత్తుల గణేష్, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్ కరణం వెంకటరమణ, పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్ పేరుమాళ్ల కోవిల సత్యనాగమూర్తి, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్ మొగలపల్లి గణేష్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ అత్తిమూరి విజయ్‌కుమార్

యలమంచిలి మున్సిపాలిటీ పార్టీ అనుబంధ విభాగాలు

మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా బొద్దపు విజయ జయంతి, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా గొర్లె నర్సింహమూర్తి, బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా పక్కుర్తి శంకర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వేల్పుల శేఖర్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా మైచర్ల రాజు వెంకట నాగేశ్వరరావు, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ అహ్మద్, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా కొఠారి సాయినాద్, చేనేత విభాగం ప్రెసిడెంట్‌గా దొడ్డి బాబూరావు, వైఎస్ఆర్‌టీయుసీ విభాగం ప్రెసిడెంటుగా గంధం కోటేశ్వరరావు, వైఎస్ఆర్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా దాసరి గణేష్, పబ్లిసిటీ విభాగం ప్రెసిడెంట్‌గా తంగేటి నర్సింగరావు, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా కట్టమూరి నారాయణమూర్తి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్‌గా తెరపల్లి నర్సింగరావు నియమితులయ్యారు.

ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలి


విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

నక్కపల్లి: నేటి నుంచి గడప గడపకు వైఎస్సార్‌సీపీ పేరుతో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు కోరారు. శనివారం ఆయన సీతంపాలెంలో ఆంజనేయస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆదివారం నుంచి పాయకరావుపేట మండలం శ్రీరాంపురం నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. దాదాపు రెండేళ్ల నుంచి గడప గడపకు ప్రభుత్వం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోనే ఉంటున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరు వివరిస్తూ సక్రమంగా అందుతున్నాయో లేదో స్వయంగా ఎమ్మెల్యేలే తెలుసుకునే బృహత్తర కార్యక్రమాన్ని జగనన్న ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇటువంటి కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. ప్రజల కష్టాసుఖాలను రెండేళ్ల నుంచి గమనిస్తూ వారి మన్ననలు చూరగొన్నామన్నారు. ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉందన్నారు. అన్ని వర్గాల వారికి, అన్ని పార్టీల వారికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు వర్తింపజేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే మనకు శ్రీరామరక్ష అన్నారు. తెలుగుదేశం నాయకులందరికీ మోసపూరిత వాగ్దానాలన్నారు. 2014లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఎన్నికల స్టంట్‌లో భాగంగా పసుపు కుంకుమ నిధులు ఇచ్చి చేతులు దులుపుకొన్నారన్నారు. డ్వాక్రా రుణమాఫీ రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదన్నారు. జగనన్న ఇచ్చిన మాట ప్రకారం ఐదేళ్లలో అక్క చెల్లెమ్మలు, అన్నదాతల రుణాలన్నింటిని మాఫీ చేశారన్నారు. ఈ సమావేశంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహమూర్తి, స్టూడెంట్ విభాగం జిల్లా అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, సర్పంచ్‌లు నాగ అప్పలరాజు, తళ్ల భార్గవ్, వెదుళ్ల రమణ, సాదిరెడ్డి శ్రీను, సురేష్‌వర్మ, రెడ్డి వరహాలు ఎంపీటీసీ గొర్ల గోవిందు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ మురళీకృష్ణ సేవలు చిరస్మరణీయం


డాక్టర్ మురళీకృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ

మునగపాక : ప్రజారోగ్యమే పరమావధిగా భావించే యువ డాక్టర్ మళ్ల మురళీకృష్ణ సేవలు చిరస్మరణీయమని డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమార వర్మ అన్నారు. మునగపాక గ్రామానికి చెందిన డాక్టర్ మురళీకృష్ణ రోడ్డు ప్రమాదంలో గత ఏడాది మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం ఏర్పాటు చేసిన వర్థంతి సభకు హాజరైన సుకుమార వర్మ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా సేవలందించిన మురళీకృష్ణ అందరి మన్ననలు అందుకున్నారన్నారు. ఆయన చిన్నవయసులోనే రోడ్డు ప్రమాదానికి గురికావడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిలు కొనపల్లి రామ్మోహనరావు, మళ్ల ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ సూరిశెట్టి రాము, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, పార్టీ నేతలు ఆడారి కాశీబాబు, ఎం.ఎం. నాయుడు, బొడ్డేడ బుజ్జి , మురళీకృష్ణ కుటుంబ సభ్యులు సంజీవరావు, జోగారావు, పరదేశినాయుడు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

డాక్టర్ మురళీకృష్ణ వర్థంతి సందర్భంగా స్థానిక నందీశ్వర ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలు విభాగాలకు చెందిన వైద్యులు శిబిరంలో సేవలందించారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు.

త్యాగమూర్తులను స్మరించుకోవడం అందరి కర్తవ్యం


కోటవురట్లలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కోటవురట్ల : దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించుకోవడం భారతీయులుగా అందరి ధర్మమని సీఐటీయూ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు అన్నారు. కోటవురట్లలో అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్థంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అప్పలరాజు మాట్లాడుతూ దాస్య శృంకలాల నుంచి దేశాన్ని విడిపించడానికి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి తృణప్రాయంగా ప్రాణాలర్పించిన త్యాగమూర్తులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అన్నారు. అన్యాయాన్ని ఎదిరించే తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి వి.వి.శ్రీనివాసరావు, ఐకేపీ రాష్ట్ర అధ్యక్షురాలు రూపాదేవి, నాయకులు డేవిడ్‌రాజ్, త్రినాద్, ఎం.రాజేష్, రాజ్యలక్ష్మి, వనజ, మీనాక్షి పాల్గొన్నారు.

ఎస్.రాయవరంలో పోలీసు బలగాల కవాతు


ఎస్.రాయవరంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఎస్.రాయవరం : ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని నక్కపల్లి సీఐ అప్పన్న అన్నారు. మండల పరిధిలో పలు గ్రామాల్లో కవాతు నిర్వహించి గ్రామస్తులకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా గ్రామాల్లో ఎక్కువ రోజు కోడ్ అమలులో ఉంటుందని, దానిని ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవన్నారు. ఎన్నికల సమయంలో కేసులు నమోదయితే ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఎన్నికల కమిషన్ , స్థానిక అధికారులు తీసుకుంటున్న చర్యలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. ఏ చిన్న సమస్య జరిగినా ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణిస్తారన్నారు. ఎన్నికల వేళ నగదు, ఇతర మత్తు పానీయాలు రవాణా చేసే కార్యక్రమాలు పూర్తిగా మానుకోవాలన్నారు. ప్రతి రోజు రాత్రి పగలు గ్రామాల్లో పోలీసు నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట ఎస్.రాయవరం ఎస్ఐ విభీషణరావు తదితరులు ఉన్నారు.

నేత్రపర్వంగా పండిత సభ


పండిత సభ నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి : ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాల్లో బాగంగా శనివారం సదశ్యం(పండిత సభ)జరిగింది. ఉభయ దేవేరులతోకూడిన స్వామివారిని పుణ్యకోటి వాహనంలో వేంచేయింపజేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేదపండితులు చతుర్వేదాలను పఠించారు. స్వామివారి గుణగణాలను వివరించారు. లోక సంక్షేమార్థం స్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని వివరించారు. అనంతరం పండితులందరిని టీటీడీ వారు ఘనంగా సత్కరించి కానుకలు ఇచ్చి పంపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్, అర్చక స్వాములు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కశింకోట : మండలంలోని తేగాడలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఐ. మార్తా తిలకం కోరారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 28 నుంచి మే 22లోగా అవసరమైన వివరాలతో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు నిర్వహిస్తున్నామన్నారు. ఒక్కొక్క కోర్సులో 40 వంతున సీట్లు ఉన్నాయన్నారు. ఓసీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150 వంతున దరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. టెస్ట్‌లో వచ్చిన మార్కులు, ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్ల ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తామన్నారు. స్టడీ, ఆధార్ కార్డు, పాసుపోర్టు సైజు ఫొటో తదితర అవసరమైన ధ్రువపత్రాలతో అర్హులు ఆన్‌లైన్‌లో గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాయకరావుపేట డివిజన్ :
9951602901
Office mail : sakshiadvtvsp@gmail.com